قَصْرٌ فِي الْجَنَّةِ وَمَنْ قَرَأَ عِشْرِيْنَ مَرَّةً بُنِيَ لَهُ بِهَا قَصْرَانِ فِيْ الْجَنَّةِ وَمَنْ قَرَأَهَا ثَلَاثِيْنَ مَرَّةً بُنِيَ لَهُ بِهَا ثَلَاثَةُ قُصُوْرٍ فِيْ الْجَنَّةِ". فَقَالَ عُمَرُ بْنُ الْخَطَّابِ رضي الله عَنْهُ: وَاللهِ يَا رَسُوْلَ اللهِ إِذًا لَنُكَثِّرَنَّ قُصُوْرَنَا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اللهُ أَوْسَعُ مِنْ ذٰلِكَ". رَوَاهُ الدَّارَمِيُّ.

2185. (77) [1/669-అపరిశోధితం]

స'యీద్ బిన్ ముసయ్యిబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 10 సార్లు సూరహ్ అల్ఇ'ఖ్లా'స్ (112) పఠించేవాని కొరకు ఈ సూరహ్ శుభం వల్ల స్వర్గంలో ఒక భవనం తయారుచేయబడుతుంది, 20 సార్లు పఠిస్తే స్వర్గంలో రెండు భవనాలు తయారుచేయ బడతాయి. 30 సార్లు పఠిస్తే మూడు భవనాలు తయారుచేయబడతాయి. అప్పుడు 'ఉమర్ (ర), 'ఓ అల్లాహ్ ప్రవక్తా! ఈ విధంగా అయితే మేము చాలా భవనాలు తయారుచేసుకోగలం,' అని అన్నారు. ప్రవక్త (స) విని, 'అల్లాహ్ (త) అనుగ్రహం అంత కంటే విశాలమైనది, ఇందులో ఆశ్చర్యం చెందే అవసరం లేదు,' అని అన్నారు. (దారమి)

٢١٨٦ - [ ٧٨ ] ( لم تتم دراسته ) (٦٧٠/١)

وَعَنِ الْحَسَنِ مُرْسَلًا: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "مَنْ قَرَأَ فِيْ لَيْلَةٍ مِّائَةَ آيَةٍ لَمْ يُحَاجَّهُ الْقُرْآنُ تِلْكَ اللَّيْلَةَ وَمَنْ قَرَأَ فِيْ لَيْلَةٍ مِّائَتَيْ آيَةٍ كُتِبَ لَهُ قُنُوْتُ لَيْلَةٍ وَّمَنْ قَرَأَ فِيْ لَيْلَةٍ خَمْسَمِائَةٍ إِلَى الْأَلْفِ أَصْبَحَ وَلَهُ قِنْطَارٌ مِّنَ الْأَجْرِ". قَالُوْا: وَمَا الْقِنْطَارُ؟ قَالَ: "اثْنَا عَشَرَ أَلْفًا". رَوَاهُ الدَّرَامِيُّ.

2186. (78) [1/670-అపరిశోధితం]

'హసన్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రాత్రిపూట 100 ఆయతులు పఠిస్తే, ఖుర్ఆన్ ఆ రాత్రి అతనితో వివాదానికి దిగలేదు. పైగా అతన్ని సమర్థిస్తుంది. అదే విధంగా రాత్రి 200 ఆయతులు పఠించిన వారి కొరకు రాత్రంతా నమా'జు చేసినంత పుణ్యం లభిస్తుంది. అదే విధంగా రాత్రి 500 నుండి 1000 ఆయతుల వరకు చదివితే ఉదయం ఆ వ్యక్తి ఎలా మేల్కొంటాడంటే అతని వద్ద పుణ్యం కుప్పలు తెప్పలుగా పడి ఉంటుంది. అప్పుడు అనుచరులు, 'ఖిన్'తార్, కుప్ప అంటే ఏమిటి?' అని ప్రశ్నించారు. ప్రవక్త (స) ఒక ఖిన్'తార్ =12,000 కు సమానం, అంటే వెయ్యి ఆయతులు పఠిస్తే పన్నెండు వేల ఆయతుల పుణ్యం లభిస్తుంది. (దారమి)

=====

## ١- بَاب آداب التِّلَاوَة وَ دُرُوس الْقُرْآن

## 1. ఖుర్ఆన్ పారాయణ నియమాలు

ఖుర్ఆన్ ఎల్లప్పుడూ పఠిస్తూ ఉండాలి. సాధ్యమైనంత అధికంగా పారాయణం చేస్తూ ఉండాలి. అశ్రద్ధచేస్తే మరచి పోయే ప్రమాదం ఉంది. ఇది దైవగ్రంథం. దీన్ని వినయ విధేయతలతో పఠించాలి. దీన్ని చదివేటప్పుడు మనం దైవంతో మాట్లాడుతున్నట్లు భావించాలి. నిదానంగా మంచి ఉచ్చారణతో పఠించాలి. తొందరగా చదవటం, పఠించటం మంచిది. కాదు, ఖుర్ఆన్ను 3 రోజుల కంటే ముందు పూర్తి చేయడం ప్రవక్త సాంప్రదాయానికి వ్యతిరేకం. మంచి స్వరంతో ఆగిఆగి చదవాలి. వీటి గురించి క్రింద పేర్కొనడం జరిగింది.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢١٨٧ - [ ١ ] (مُتَّفَقٌ عَلَيْهِ) (٦٧١/١)

عَنْ أَبِيْ مُوْسَى الْأَشْعَرِيِّ رضي الله عَنْه قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "تَعَاهَدُوْا الْقُرْآنَ فَوَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ لَهُوَ أَشَدُّ تَفَصِّيًا مِّنَ الْإِبِلِ فِيْ عُقُلِهَا".

2187. (1) [1/671-ఏకీభవితం]

అబూ మూసా అష్'అరీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఖుర్ఆన్ను పరిరక్షిస్తూ ఉండండి. నిరంతరం దాన్ని చదువుతూ జ్ఞాపకం ఉంచుకోండి. ము'హమ్మద్ ప్రాణం ఎవరి చేతిలో ఉందో ఆ అల్లాహ్(త) సాక్షి! ఖుర్ఆన్, త్రాడు తెంచుకొని పారిపోయే పొగరుబోతు ఒంటె కన్నా వేగంగా విడిపించుకొని పారిపోతుంది.[28] (బు'ఖారీ, ముస్లిమ్)

٢١٨٨ - [ ٢ ] ( مُتَّفَقٌ عَلَيْهِ ) (٦٧١/١)

وَعَنِ ابْنِ مَسْعُوْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "بِئْسَ مَالِأَحَدِهِمْ أَنْ يَّقُوْلَ: نَسِيْتُ آيَةَ كَيْتَ وَكَيْتَ بَلْ نُسِّيَ

---

28) వివరణ-2187: ఒకవేళ ఒంటె యజమాని తన ఒంటెను కట్టిఉంచితే దాన్ని పరిరక్షిస్తూ ఉంటే అది అతని అధీనంలోనే ఉంటుంది. ఒకవేళ ఒంటెను పరిరక్షించకుండా వదలివేస్తే అది త్రాడు త్రెంచుకొని పారిపోతుంది. యజమాని అధీనంలో ఉండదు. అదేవిధంగా ఖుర్ఆన్ పాఠకుడు ఎల్లప్పుడూ ఖుర్ఆన్ ను పఠించకుండా ఉంటే ఖుర్ఆన్ అతని హృదయం నుండి అదృశ్యమవుతుంది. అతను మరచిపోతాడు. అందు వల్ల ఖుర్ఆన్ను ఎల్లప్పుడూ పఠిస్తూ ఉండాలి.

وَاسْتَذْكِرُوْا الْقُرْآنَ فَإِنَّهُ أَشَدُّ تَفَصِّيًا مِّنْ صُدُوْرِ الرِّجَالِ مِنَ النَّعَمِ". مُتَّفَقٌ عَلَيْهِ. وَزَادَ مُسْلِمٌ: "بِعُقُلِهَا."

2188. (2) [1/671-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'నేను ఖుర్ఆన్ ఫలానా ఆయతును మరచి పోయాను,' అని అనటం చాలా చెడ్డ విషయం. 'నేను మరపింపబడ్డాను' అని అనటం సమంజసం. ఖుర్ఆన్ ను కంఠస్తం చేసుకుంటూ ఉండండి. ఎందుకంటే అది మనుషుల హృదయాల నుండి చాలా తొందరగా పారి పోతుంది. ఏ విధంగా జంతువు తన త్రాడు విడిపించుకొని పారిపోతుందో. [29] (బు'ఖారీ, ముస్లిమ్)

٢١٨٩ - [ ٣ ] ( صَحِيح ) (٦٧١/١)

وَعَنِ ابْنِ عُمَرَ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "إِنَّمَا مَثَلُ صَاحِبِ الْقُرْآنِ كَمَثَلِ صَاحِبِ الْإِبِلِ الْمُعَقَّلَةِ إِنْ عَاهَدَ عَلَيْهَا أَمْسَكَهَا وَإِنْ أَطْلَقَهَا ذَهَبَتْ".

2189. (3) [1/671-దృఢం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఖుర్ఆన్ పఠించేవాడు తన ఒంటెను త్రాడుతో కట్టిన యజమాని వంటి వాడు, ఒకవేళ ఒంటెను పరిరక్షిస్తూ, సరిగ్గా ఆపి ఉంచితే అది ఉంటుంది. ఒక వేళ దానిని వదలి వేస్తే అది పారిపోతుంది. అదేవిధంగా ఖుర్ఆన్ ను చదవడం మానివేస్తే మరపింపజేయబడుతుంది.

٢١٩٠ - [ ٤ ] (مُتَّفَقٌ عَلَيْهِ) (٦٧٢/١)

وَعَنْ جُنْدُبِ بْنِ عَبْدِ اللهِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اقْرَؤُوْا الْقُرْآنَ مَا ائْتَلَفَتْ عَلَيْهِ قُلُوْبُكُمْ فَإِذَا اخْتَلَفْتُمْ فَقُوْمُوْا عَنْهُ".

2190. (4) [1/672-ఏకీభవితం]

జున్దుబ్ బిన్ 'అబ్దుల్లాహ్ (ర) కథనం: ఖుర్ఆన్ను చదవ టంలో ఉత్సాహం ఉన్నంతవరకు చదవండి. విసుగుపుడితే, మనసు ఆందోళనకరంగా ఉంటే చదవడం ఆపివేయండి. [30] (బు'ఖారీ, ముస్లిమ్)

٢١٩١ - [ ٥ ] ( صحيح ) (٦٧٢/١)

وَعَنْ قَتَادَةَ قَالَ: سُئِلَ أَنَسٌ: كَيْفَ كَانَتْ قِرَاءَةُ النَّبِيِّ صلى الله عليه وسلم فَقَالَ: كَانَتْ مَدًّا مَدًّا ثُمَّ قَرَأَ: بِسْمِ اللهِ الرَّحْمنِ الرَّحِيْمِ يَمُدُّ بِبِسْمِ اللهِ وَيَمُدُّ بِالرَّحْمنِ وَيَمُدُّ بِالرَّحِيْمِ. رَوَاهُ الْبُخَارِيُّ .

2191. (5) [1/672-దృఢం]

ఖతాదహ్ (ర) కథనం: అనస్ బిన్ మాలిక్ను, 'ప్రవక్త (స) ఖుర్ఆన్ ఎలా పఠించేవారు,' అని ప్రశ్నించడం జరిగింది. అతడు(ర) "ప్రవక్త (స) మద్చేసి సాగదీసి పఠించే వారు. ఇంకా బిస్మిల్లాహిర్ర'హ్మానిర్ర'హీమ్ చదివి ప్రవక్త (స) బిస్మిల్లాహ్ యొక్క లామ్ యొక్క అలిఫ్పై మద్చేసేవారు అంటే అలిఫ్ను సాగదీసి చదివేవారని, ర'హ్మాన్ పదపు అలిఫ్ను సాగదీసి చదివేవారు, ర'హీమ్ పదపు య ను సాగదీసి చదివేవారని సమాధానం ఇచ్చారు. [31] (బు'ఖారీ)

---

29) వివరణ-2188: అంటే ఖుర్ఆన్ గురించి కొన్ని నియమాలు నేర్పడం జరిగింది. 'నేను ఖుర్ఆన్ మరచి పోయాను' అని అన కూడదు. 'ఖుర్ఆన్ మరపింప బడ్డది' అని అనాలి. దానివల్ల అశ్రద్ధ వ్యక్తం అవుతుంది. దీనివల్ల విచారణ వ్యక్తం అవుతుంది. విచారం వ్యక్తం చేయడం అనుగ్రహం పొందే ఒక మార్గం.

30) వివరణ-2190: ప్రతి ఆరాధనలో మనశ్శాంతి, కోరిక, శ్రద్ధ, చిత్తశుద్ధి అవసరం. ఫలితంగా ఆ పని పూర్తవు తుంది. పనిలో మనసు లగ్నం కాకుండా ఉండి విసుగు పుడితే ఆ పని సరిగా పూర్తవదు. అదేవిధంగా ఖుర్ఆన్ పఠించడంలోనూ చాలా శ్రద్ధగా, చిత్తశుద్ధితో, ప్రశాంతంగా ఇష్టపూర్వకంగా చదవాలి. విసుగుపుడితే ఆపివేయాలి. ఆరాధనలన్నిటికీ ఈ పద్ధతినే అనుస రించాలి.

31) వివరణ-2191: **మద్** అంటే సాగదీసి చదవటం అని అర్థం. ఖారీల పరిభాషలో 3 అలిఫ్ల పొడవు సాగదీయటాన్ని మద్దె'తూల్ అంటారు, 2 అలిఫ్ లంత పొడవు సాగదీయ టాన్ని మద్దె తవస్సు'త్, 1 అలిఫ్ పొడవు సాగదీయటాన్ని మద్దె ఖ'స్ర్ అంటారు. మద్ రెండు **రకాలు**. I. అస్లీ, II. ఫర్'ఈ.

I. మద్దె అస్లీ: మద్ తరువాత సుకూన్, హమ్జహ్ లేని మద్ను మద్దె అస్లీ అంటారు.

II. మద్దె ఫర'యీ: సుకూన్, హమ్జహ్ ఉన్న మద్ను మద్దె ఫర'యీ అంటారు. మద్దె ఫర'యీ, నాలుగు రకాలు: 1. ముత్త'సల్, 2. మున్ఫ'సల్, 3.'ఆరి'ద్, 4. లా'జిమ్.

1. ముత్తసిల్: మద్ద అక్షరాల తర్వాత ఒకే పదంలో హమ్ జహ్ వస్తే ముత్తసిల్ అంటారు. ఉదా: జాఅ', జీఅ', సౌఆఅ'

2. మన్ ఫ'సల్: ఒకవేళ హమ్జహ్ తరువాతి పదంలో వస్తే మన్ ఫ'సల్ అంటారు. ఉదా: ఫీ-అన్ఫుసికుమ్, ఖాలూ- ఆమన్నా, మా-అన్'జల.

3. మద్దె 'ఆరి'ద్: మద్ అక్షరం తర్వాత సుకూన్ వఖ్ఫీ ఉంటే మద్దె 'ఆరి'ద్ అంటారు. ఉదా: ర'హీమున్,

٢١٩٢ - [ ٦ ] (مُتَّفَقٌ عَلَيْهِ) (٦٧٢/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا أَذِنَ اللهُ لِشَيْءٍ مَا أَذِنَ لِنَبِيٍّ يَتَغَنّى بِالْقُرْآنِ".

2192. (6) [1/672-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్(త) తన ప్రవక్తను ఖుర్ఆన్ మధురంగా చదువుతూ ఉండగా విన్నట్టు మరే విషయాన్ని అంత శ్రద్ధగా వినడు." [32] (బు'ఖారీ, ముస్లిమ్)

٢١٩٣ - [ ٧ ] (مُتَّفَقٌ عَلَيْهِ) (٦٧٢/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا أَذِنَ اللهُ لِشَيْءٍ مَا أَذِنَ لِنَبِيٍّ حَسَنِ الصَّوْتِ بِالْقُرْآنِ يَجْهَرُ بِهِ".

2193. (7) [1/672-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ (త) ప్రవక్త బిగ్గరగా పఠిస్తున్న మధుర పఠనాన్ని ప్రత్యేక శ్రద్ధతో విన్నట్లు మరే శబ్దాన్నీ వినడు." (బు'ఖారీ, ముస్లిమ్)

٢١٩٤ - [ ٨ ] ( صحيح ) (٦٧٢/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَيْسَ مِنَّا مَنْ لَّمْ يَتَغَنَّ بِالْقُرْآنِ". رَوَاهُ الْبُخَارِيُّ.

2194. (8) [1/672-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఖుర్ఆన్‌ను మంచి స్వరంతో చదవనివాడు మన పద్ధతిపై నడిచేవాడు కాడు."[33] (బు'ఖారీ)

٢١٩٥ - [ ٩ ] ( صحيح ) (٦٧٢/١)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: قَالَ لِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَهُوَ عَلَى الْمِنْبَرِ: "اِقْرَأْ عَلَيَّ". قُلْتُ: أَقْرَأُ عَلَيْكَ وَعَلَيْكَ أُنْزِلَ؟ قَالَ: "إِنِّيْ أُحِبُّ أَنْ أَسْمَعَهُ مِنْ غَيْرِيْ". فَقَرَأْتُ سُوْرَةَ النِّسَاءِ حَتَّى أَتَيْتُ إِلَى هٰذِهِ الْآيَةِ (فَكَيْفَ إِذَا جِئْنَا مِنْ كُلِّ أُمَّةٍ بِشَهِيْدٍ وَجِئْنَا بِكَ عَلَى هٰؤُلَاءِ شَهِيْدًا- ٤: ٤١) قَالَ: "حَسْبُكَ الْآنَ". فَالْتَفَتُّ إِلَيْهِ فَإِذَا عَيْنَاهُ تَذْرِفَانِ

---

త'అలమూన్, తుకజ్జి'బాన్. ఇందులో 'తూలు, తవస్సు'త్, ఖస్ర్ మూడూ సమ్మతమే.

4. **మద్దె లా'జిమ్**: ర అక్షరం తర్వాత ర నుండి వీడని సుకూన్ ఉంటే దాన్ని మద్దె లా'జిమ్ అంటారు. మద్దె లా'జిమ్ 4రకాలు.

(1) హర్ఫీ: ఒకవేళ మద్ద్ అక్షరం ముఖ'త్త'ఆత్‌లలో నుండి ఉంటే హర్ఫీ అంటారు. లేకపోతే

(2) కలిమీ అంటారు. హర్ఫీ కలిమీలు ప్రతి ఒక్కటి రెండు రకాలు: ముస'ఖ్ఖల్, ము'ఖప్ఫఫ్. (i) ము'సఖ్ఖల్: ఒకవేళ మద్ద్ అక్షరం తర్వాత ముషద్దద్ అక్షరం ఉంటే ము'సఖ్ఖల్ అంటారు. (ii) ము'ఖప్ఫఫ్: ఒకవేళ సుకూన్ ఉంటే ము'ఖప్ఫఫ్ అంటారు. (a) మద్దె 'లాజిమ్ హర్ఫీ ము'సఖ్ఖల్, ఉదా: అలిఫ్-లామ్-మీమ్; అలిఫ్-లామ్-రా; కాఫ్-హా'-యా- ఐన్-సాద్; హా'-మీమ్; ఐన్-మీమ్-ఖాఫ్; హా'-మీమ్; 'తా-సీన్-మీమ్; మరియు (b) మద్దె 'లాజిమ్ 'హర్ఫీ ము'ఖప్ఫఫ్ ల ఉదా: నూన్; సాద్; ఖాఫ్. (c) మద్దె లాజిమ్ కలిమీ ముసఖ్ఖల్ ల ఉదా: దాబ్బతున్. (d) మద్దె 'లాజిమ్ కలిమీ ము'ఖప్ఫఫ్ ల ఉదా: ఆల్ఆ'న్.

(3) మద్దె లీన్: ఒకవేళ వావ్ లేక యా సాకిన్ కు ముందు ఫతహ్ ఉండి, దాని తర్వాత సాకిన్ అక్షరం ఉంటే దాన్ని మద్దె లీన్ అంటారు. అందులో ఖ'స్ర్, తవస్సు'త్, 'తూల్, మూడూ చేయవచ్చును.

(4) ఐన్ మర్యమ్, షీన్ షూరాలో ఖ'స్ర్ చేయరాదు. 'తూల్ చేయడమే మంచిది.

**సారాంశం:** సూరహ్ ఆలి ఇమ్రాన్‌లో (అలిఫ్-లామ్-మీమ్ -అల్లాహు) వస్ల్ స్థితిలో మీమ్ సాకిన్ రెండు సాకిన్‌లు చేరడం వల్ల మఫ్తూహ్‌గా చదవబడుతుంది. అల్లాహ్ లో హమ్జహ్ చదవబడదు. మీమ్‌లో లాజిమ్ ఉంది. అందువల్ల వస్ల్‌లో తూల్, ఖస్ర్ రెండూ చేయవచ్చును. మద్ద్ అక్షరంపై మౌఖూఫ్ ఉంటే దాన్ని ఒక అలిఫ్‌కు మించకుండా చూసుకోవాలి. మద్ద అక్షరం తర్వాత హా మరియు వావ్, హమ్జహ్ అధికంగా ఉండరాదు. ఉదా (ఖాలూ ఫీ మాలా) గుర్తుంచక పోవడం వల్ల జరుగుతుంది. దీన్ని గురించి తజ్వీద్ పుస్తకాల్లో లభిస్తుంది.

32) వివరణ-2192: అంటే ప్రవక్త (స) అల్లాహ్ గ్రంథాన్ని బిగ్గరగా మధురంగా పఠిస్తే అల్లాహ్ (త) ప్రత్యేక శ్రద్ధతో వింటాడు. దాన్ని స్వీకరిస్తాడు. సంతోషిస్తాడు.

33) వివరణ-2194: అంటే బిగ్గరగా మంచి స్వరంతో పఠించాలి. మరో అర్థం ఏమిటంటే ఖుర్ఆన్ ద్వారా ప్రపంచం పట్ల అనాశక్తత వ్యక్తం చేయాలి. అంటే ఖుర్ఆన్ జ్ఞానం లభించిన వారు ఇతరుల వద్దకు వెళ్ళి తమ సమస్యలను చెప్పుకోరాదు. అయితే ఖుర్ఆన్ జ్ఞానం లభించకుండానే అనాశక్తత వ్యక్తం చేయటం భావ్యం కాదు. అటువంటివాడు ప్రవక్త పద్ధతిపై లేడు.

2195. (9) [1/672-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ఒక సారి ప్రవక్త (స) నాతో మాట్లాడుతూ, "ఇబ్నె మస్'ఊద్! నాకు ఖుర్‌ఆన్ చదివి వినిపించు" అని అన్నారు. దానికి నేను, 'దైవప్రవక్తా! మీపైనే కదా ఖుర్‌ఆన్ అవతరించింది! అటువంటప్పుడు మీకు నేను ఖుర్ ఆన్ చదివి వినిపించడం ఏమిటి?' అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స), 'ఎందుకంటే నాకు ఇతరుల ద్వారా ఖుర్‌ఆన్ పారాయణం వినాలనిపిస్తుంది,' అని అన్నారు. అప్పుడు నేను, సూరహ్ అన్నిసా' (4) పారాయణం చేయటం ప్రారంభించాను. అలా నేను పారాయణం చేస్తూ,

"మేము ప్రతి అనుచర సమాజం నుండి ఒక సాక్షిని తెచ్చి నిన్ను వారందరికీ సాక్షిగా నిలబెట్టి నపుడు వీరి పరిస్థితి ఏమవుతుంది?" (అన్నిసా', **4:41**) అనే వాక్యం దగ్గరకు చేరుకోగానే "ఇకచాలు ఆపు" అని అన్నారు. నేను తలపైకెత్తి చూస్తే ఆయన కళ్ళ వెంబడి అశ్రుధారలు పారుతున్నాయి.[34] (బు'ఖారీ, ముస్లిమ్)

٢١٩٦ - [ ١٠ ] (مُتَّفَقٌ عَلَيْهِ) (٦٧٢/١)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم لِأُبَيِّ بْنِ كَعْبٍ: "إِنَّ اللهَ أَمَرَنِيْ أَنْ أَقْرَأَ عَلَيْكَ الْقُرْآنَ": قال آللهُ سَمَّانِيْ لَكَ؟ قَالَ: "نَعَمْ". قَالَ: وَقَدْ ذُكِرْتُ عِنْدَ رَبِّ الْعَالَمِيْنَ؟ قَالَ: "نَعَمْ". فَذَرَفَتْ عَيْنَاهُ.

وَفِيْ رِوَايَةٍ: "إِنَّ اللهَ أَمَرَنِيْ أَنْ أَقْرَأَ عَلَيْكَ (لَمْ يَكُنِ الَّذِيْنَ كَفَرُوْا-٩٨) قَالَ: وَسَمَّانِيْ؟ قَالَ: "نَعَمْ". فَبَكَى .

2196. (10) [1/672-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ఉబయ్ బిన్ క'అబ్‌తో, 'అల్లాహ్ (త) నీ ముందు నన్ను ఖుర్‌ఆన్ పఠించమని ఆదేశించాడు' అని అన్నారు. ఉబయ్ బిన్ క'అబ్, "అల్లాహ్ (త) మీ ముందు నా పేరు పేర్కొన్నాడా?" అని అడిగారు. ప్రవక్త (స), 'అవును' అన్నారు. మళ్ళీ ఉబయ్ బిన్ క'అబ్, 'నేను అల్లాహ్ ముందు ప్రస్తావించబడ్డానా?' అని అడిగారు. ప్రవక్త (స), 'అవును' అని అన్నారు. అది విన్న ఉబయ్ బిన్ క'అబ్ కళ్ళంట అశ్రువులు ప్రవహించసాగాయి.

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది. "ప్రవక్త (స) అల్లాహ్ (త) నన్ను నీ ముందు సూరతుల్ బయ్యినహ్ (98) పఠించమని ఆదేశించాడు," అని అన్నారు. దానికి ఉబయ్ బిన్ క'అబ్, 'అల్లాహ్ (త) నా పేరు ప్రస్తావించాడా?' అని అన్నాడు. ప్రవక్త (స) 'అవునని' అన్నారు. అది విన్న ఉబయ్ (ర) ఏడ్వ సాగారు.[35] (బు'ఖారీ, ముస్లిమ్)

---

34) వివరణ-2195: అంటే ప్రవక్త (స) తన అనుచర సమాజం గురించి ఆలోచించారు. వీరిలో కొందరు మంచి వారుంటారు. మరికొందరు చెడ్డవారుంటారు. ప్రవక్త (స) సాక్షిగా దైవం ముందు నిలబడవలసి ఉంది. ఈ సన్నివేశాన్ని ఊహించి ప్రవక్త (స) ఏడ్వసాగారు. ఎందుకంటే ప్రవక్త (స) తన అనుచర సంఘాన్ని గురించి ఆలోచించే వారు. అల్లాహ్ (త) ఆయనపై ఎనలేని దురూద్ వ సలామ్ అవతరింపజేయుగాక! అంటే ఇతరులద్వారా ఖుర్‌ఆన్ వినడంకూడా అధ్యయనం చేయ టానికి మంచిఅవకాశం అని ఈ 'హదీసు' ద్వారా తెలుస్తుంది.

35) వివరణ-2196: **ఉబయ్ బిన్ క'అబ్** ఖుర్‌ఆన్ పాఠకుల, అ'న్సార్ల నాయకులు, ప్రముఖ ప్రవక్త అనుచరులు, గొప్ప పండితులు. ఇతడు అ'న్సార్ల తో ప్రవక్త (స) చేతిపై ఉఖ్‌బహ్ లో బైఅత్ చేసారు. ఎల్లప్పుడూ ఇస్లామ్ మరియు ఖుర్‌ఆన్ సేవలో నిమగ్నమయి ఉండేవారు. ఇతని జీవితంలోని ఒక్కొక్క నిమిషం ఇస్లామ్ మరియు ధార్మిక జ్ఞానానికి అంకితమై పోయింది. అ'న్సార్లు ముహాజిరీన్లు వ్యాపారంలో వ్యవ సాయంలో నిమగ్నమయి ఉంటే, ఉబయ్ బిన్ క'అబ్ మస్జిదె నబవీలో దైవదౌత్య జ్ఞానంతో తన దుకాణాన్ని అలంకరించే వారు. అన్సారుల్లో అతనికి మించిన పండితుడు లేడు. ఖుర్‌ఆన్ పఠనంలో, అవగాహనలో ముహాజిరీన్లు మరియు అన్సారుల్లో ఎవరూ ఆయనకు సాటి ఉండేవారు కారు. ఉబయ్ బిన్ క'అబ్‌కు ఖుర్‌ఆన్ పట్ల ప్రత్యేక శ్రద్ధాసక్తులు ఉండేవి. ప్రవక్త (స) కాలంలో పూర్తి ఖుర్‌ఆన్‌ను కంఠస్తం చేసి ఉన్నారు. ప్రవక్త (స) ఇతని గురించి చాలా గొప్పగా చెప్పే వారు. ఉబయ్ బిన్ క'అబ్ ప్రవక్త (స) నుండి పఠించిన దాన్ని ఇంటికి వెళ్ళి వ్రాసుకునేవారు. అదే ఈ ఖుర్‌ఆన్ పఠన కళా చరిత్రలో ముస్‌హఫ్ ఉబయ్ బిన్ క'అబ్ పేరుతో ఖ్యాతి పొందింది. ఇది 'ఉస్మాన్ పాలనాకాలం వరకు ఉండేది. దీని ఖ్యాతి దూరప్రాంతాల వరకు వ్యాపించింది. ఉబయ్ బిన్ క'అబ్ మరణానంతరం అతని కుమారుడైన ము'హమ్మద్ మదీ నాలోనే ఉండేవారు. ఇరాఖ్ నుండి కొంతమంది వచ్చి, 'మేము ఆ ముస్‌హఫ్‌ను చూడాలనుకుంటున్నాం,' అని అన్నారు. దానికి

٢١٩٧ - [ ١١ ] (مُتَّفَقٌ عَلَيْهِ) (٦٧٣/١)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: نَهَى رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ يُّسَافَرَ بِالْقُرْآنِ إِلَى أَرْضِ الْعَدُوِّ. مُتَّفَقٌ عَلَيْهِ.

وَفِيْ رِوَايَةٍ لِّمُسْلِمٍ: "لَا تُسَافِرُوْا بِالْقُرْآنِ فَإِنِّيْ لَا آمَنُ أَنْ يَّنَالَهُ الْعَدُوُّ".

2197. (11) [1/673-ఏకీభవితం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) శత్రు ప్రాంతం వైపు ఖుర్‌ఆన్ తీసుకొని ప్రయాణించటాన్ని నిషేధించారు. (బు'ఖారీ, ముస్లిమ్)

ముస్లిమ్ ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ప్రవక్త (స) మీరు ఖుర్‌ఆన్ తీసుకొని ప్రయాణం చేయకండి. ఎందుకంటే, శత్రు వులు దాన్ని తీసుకుంటారని నేను భయపడుతున్నాను. అంటే ఖుర్‌ఆన్ తీసుకొని శత్రు దేశాలకు వెళ్ళకండి, శత్రువులు ఖుర్‌ఆన్ లాక్కుంటారు, దాన్ని అవమానపరుస్తారు.

## రెండవ విభాగం الْفَصْلُ الثَّانِيْ

٢١٩٨ - [ ١٢ ] ( لم تتم دراسته ) (٦٧٣/١)

عَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ قَالَ: جَلَسْتُ فِيْ عِصَابَةٍ مِّنْ ضُعَفَاءِ الْمُهَاجِرِيْنَ وَإِنَّ بَعْضَهُمْ لَيَسْتَتِرُ بِبَعْضٍ مِّنَ الْعُرْيِ وَقَارِئٌ يَّقْرَأُ عَلَيْنَا إِذْ جَاءَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَقَامَ عَلَيْنَا فَلَمَّا قَامَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم سَكَتَ الْقَارِئُ فَسَلَّمَ ثُمَّ قَالَ: "مَا كُنْتُمْ تَصْنَعُوْنَ؟ "قُلْنَا: كُنَّا نَسْتَمِعُ إِلَى كِتَابِ اللهِ. قَالَ: فَقَالَ: "اَلْحَمْدُ لِلّٰهِ الَّذِيْ جَعَلَ مِنْ أُمَّتِيْ مَنْ أُمِرْتُ أَنْ أَصْبِرَ نَفْسِيْ مَعَهُمْ". قَالَ: فَجَلَسَ وَسَطَنَا لِيَعْدِلَ بِنَفْسِهِ فِيْنَا. ثُمَّ قَالَ بِيَدِهِ هَكَذَا: فَتَحَلَّقُوْا وَبَرَزَتْ وُجُوْهُهُمْ لَهُ، فَقَالَ: "أَبْشِرُوْا يَا مَعْشَرَ صَعَالِيْكَ الْمُهَاجِرِيْنَ بِالنُّوْرِ التَّامِّ يَوْمَ الْقِيَامَةِ تَدْخُلُوْنَ الْجَنَّةَ قَبْلَ أَغْنِيَاءِ النَّاسِ بِنِصْفِ يَوْمٍ وَّذَاكَ خَمْسُمِائَةِ سَنَةٍ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

2198. (12) [1/673-అపరిశోధితం]

అబూ స'యీద్ (ర) కథనం: నేను పేద ముహాజిరీన్ల బృందంలో కూర్చొని ఉన్నాను. వారి పరిస్థితి ఎలా ఉండేదంటే బట్టలులేక పోవటం వల్ల కొందరు నగ్నంగా ఉండేవారు. ఇటు వంటి వారిని కొందరు తెరచాటుగా పనిచేసేవారు. మా మధ్య ఒక వ్యక్తి ఖుర్‌ఆన్ పారాయణం చేస్తున్నాడు. ఇంతలో ప్రవక్త (స) వచ్చారు. మా ముందు నిలబడ్డారు. ఆయన నిలబడటం చూచిన ఆ వ్యక్తి పఠనం ఆపివేసాడు. ప్రవక్త (స) సలామ్ చేసారు. 'మీరేం చేస్తున్నారు,' అని అడిగారు. 'అల్లాహ్ గ్రంథాన్ని వింటున్నాం,' అని అన్నాము. "నా అనుచర సమాజంలో ఇటువంటి వ్యక్తులను సృష్టించిన అల్లాహ్ (త) కు స్తోత్రములు. నన్ను నేను వారితో ముడిపెట్టి ఉంచాలని ఆదేశించ బడ్డాను. అంటే నేను వారితో పాటే కూర్చుంటూ లేస్తూ ఉండాలి." ఇలా పలికి ప్రవక్త (స) మా మధ్య కూర్చు న్నారు. తనను తాను మాకు సమానంగా ఉంచడానికి. అంటే ఒక ప్రత్యేక వ్యక్తి వద్ద కూర్చోలేదు. అందరి మధ్య కూర్చు న్నారు. అందరూ ప్రవక్త (స) ద్వారా లాభంపొందటానికి. ఆ తరువాత తమ చేత్తో సైగచేసి 'ఈవిధంగా కూర్చొండి' అని అన్నారు. ప్రవక్త (స) ఆదేశంపై అందరూ వృత్తాకారంలో ఎలా కూర్చున్నారంటే అందరి ముఖాలు ప్రవక్త (స) వైపు ఉన్నాయి. ఆ తరువాత ప్రవక్త (స), 'ఓ పేద ముహాజిరీన్ల సంఘ సభ్యులారా! ఈ విషయంపై మీరు సంతోషించండి: తీర్పుదినం నాడు మీకు సంపూర్ణ వెలుగు లభిస్తుంది. ఇంకా ధనవంతులకన్నా సగం దినానికి ముందే మీరు స్వర్గంలో ప్రవేశిస్తారు. ఈ సగం దినం ఐదు వందల సంవత్సరాలకు సమానం అని ప్రవచించారు.[36] (అబూ దావూద్)

---

ఆయన దాన్ని 'ఉస్మాన్ (ర) ఎప్పుడో తీసుకున్నారు,' అని అన్నారు. ప్రవక్త (స) అనుచరుల్లో 'హదీసు' జ్ఞానం గల గొప్ప పండితుల్లో వీరొకరు. 'హదీసు'వేత్త 'దహబీ, తజ్'కిరతుల్ హుప్ఫా"జ్‌లో ఇలా పేర్కొన్నారు. ప్రవక్త (స) నుండి చాలా ఎక్కువ 'హదీసు'లు విన్నవారిలో ఉబయ్ బిన్ క'అబ్ ఒకరు. అందువల్లే అనేక మంది ప్రవక్త అనుచరులు ప్రామాణిక 'హదీసు'లను గుర్తించారంటే వీరు ఉబయ్ బిన్ క'అబ్ శిష్యరికంలో చేరిన వారే. 39 హిజ్రీలో వృద్ధాప్యానికి చేరి 'ఉస్మాన్ (ర) పరిపాలనా కాలంలో శుక్రవారం నాడు మరణించారు. 'ఉస్మాన్ (ర) ఉబయ్ బిన్ క'అబ్ జనాజ'హ్ నమా'జు చదివించారు. మదీనహ్ మునవ్వరహ్‌లో ఖననం చేయబడ్డారు.

36) వివరణ-2198: వీరు అ'స్'హాబె సుఫ్ఫహ్ సభ్యులు. రాత్రీ పగలు దైవారాధనలో నిమగ్నమయి ఉండేవారు. దైవగ్రంథం, ప్రవక్త సాంప్రదాయాల శిక్షణ పొందేవారు. వీరు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న నిరుపేదలు. కేవలం మర్మాంగాలను కప్పి పుచ్చేవి తప్ప వీరి వద్ద బట్టలు ఉండేవి కావు. కొందరి తల తెరచి ఉండేది, మరికొందరి వీపు తెరచి ఉండేది. మరి కొందరి కాళ్ళు తెరిచి ఉండేవి.

٢١٩٩ - [ ١٣ ] ( صحيح ) (٦٧٤/١)

وَعَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "زَيِّنُوا الْقُرْآنَ بِأَصْوَاتِكُمْ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ وَالدَّارَمِيُّ.

2199. (13) [1/674-దృఢం]

బరా' బిన్ 'ఆ'జిబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఖుర్‌ఆన్‌ను మీ స్వరాల ద్వారా అలంకరింపజేయండి. అంటే నిదానంగా నియమానుసారంగా మంచి స్వరంతో, వినడానికి బాగుండేటట్లు పఠించండి. (అ'హ్మద్, అబూ దావూద్, ఇబ్నె మాజహ్, దారమి)

٢٢٠٠ - [ ١٤ ] ( لم تتم دراسته ) (٦٧٤/١)

وَعَنْ سَعْدِ بْنِ عُبَادَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا مِنِ امْرِئٍ يَقْرَأُ الْقُرْآنَ ثُمَّ يَنْسَاهُ إِلَّا لَقِيَ اللهَ يَوْمَ الْقِيَامَةِ أَجْذَمَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالدَّارَمِيُّ.

2200. (14) [1/674-అపరిశోధితం]

స'అద్ బిన్ 'ఉబాదహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఖుర్‌ఆన్ నేర్చుకొని మరచిపోయినవాడుతీర్పు దినం నాడు చేయి తెగిఉన్న స్థితిలో అల్లాహ్(త)ను కలుసుకుంటాడు."[37] (అబూ దావూద్, దారమి)

---

దాన్ని దూరం చేయటానికి అందరూ కలసి కూర్చునేవారు. ఒకరికొకరు తెరగా పనిచేసేవారు. అల్లాహ్(త) వీరిని ఎంతో ప్రేమించేవాడు. అల్లాహ్ (త) వీరిని గురించి ఎంతో పొగిడాడు. అంతేకాదు, అటువంటి వారితోనే ఉండాలని, వీరిని వేరు చేయరాదని ఆదేశించాడు. అల్లాహ్(త) **ఆదేశం:** "మరియు (ఓ ప్రవక్తా!) ఎవరు ఆయన ముఖ దర్శనం (ప్రసన్నతను) కోరుతూ, ఉదయం మరియు సాయంత్రం తమ ప్రభువును ప్రార్థిస్తున్నారో, వారి సహచర్యం లోనే, సహనం వహించి ఉండు. ఇహలోక ఆడంబరాలను అపేక్షించి నీ దృష్టిని వారి నుండి మరల్చకు. (వారిని ఉపేక్షించకు). మరియు అలాంటివానిని అనుసరించకు (మాటవినకు), ఎవడి హృదయాన్ని మా ధ్యానం నుండి తొలగించామో మరియు ఎవడు తన మనోవాంఛలను అనుసరిస్తున్నాడో మరియు ఎవడి వ్యవహారాలు (కర్మలు) వ్యర్థమయ్యాయో! (అల్ కహఫ్, **18:28**)

అంటే అల్లాహ్(త)ను ప్రార్థించే, స్మరించే, స్తోత్రం చేసే వారివద్ద కూర్చో. వీరు ఉదయం సాయంత్రం దైవధ్యానంలో నిమగ్న మయి ఉంటారు. వారు ధనవంతులైన, పేదవారైనా, దరిద్రులైనా, సజ్జనులైనా, బలహీనులైనా, బలవంతులైనా సరే. ఖురైషులు ఇటువంటి పేదల్లో దరిద్రుల్లో కూర్చోవద్దని విన్న వించుకునేవారు. ఉదా: బిలాల్, 'అమ్మార్, సు'హైబ్, ఖుబైబ్, ఇబ్నె మస్'ఊద్ మొదలైనవారు. అవిశ్వాసులు మాసభల్లో కూర్చోమని విన్నవించుకునే వారు. అల్లాహ్ (త) వారి ఆహ్వా నాన్ని నిరాకరించ వల సిందిగా ఆదేశించాడు. అంటే ఎల్లప్పుడూ దైవ స్మరణలో ఉండేవారిని సభల నుండి గెంటి వేయకు. 'స'హీ'హ్ ముస్లింలో ఇలా ఉంది. ఆరుగురు నిరుపేదలు ప్రవక్త (స) సభలో కూర్చొని ఉన్నారు. స'అద్ బిన్ అబీ వఖ్ఖాస్ , ఇబ్నె మస్'ఊద్, 'హుజైల్ తెగకు చెందిన ఒక వ్యక్తి, బిలాల్, మరో ఇద్దరు. ఇంతలో అవిశ్వాస ప్రముఖులు వచ్చారు. 'ఇంత ధైర్యంగా వారిని మీసభల్లో కూర్చోనివ్వ కండి' అని అన్నారు. అయితే ప్రవక్త (స) మనసులో ఏముందో అల్లాహ్(త)కే తెలుసు. అప్పుడు ఈ ఆయత్ **అవతరించింది**: "నిరుపేదలు, ముహాజిరీన్ల కంటే, విశ్వా సుల కంటే, ఏకదైవారాధకులకంటే ముస్లిమ్ ధన వంతుల కంటే ఐదువందల సంవత్సరాలు ముందు స్వర్గంలో ప్రవేశిస్తారు. తీర్పుదినం వెయ్యి సంవత్స రాలకు సమానంగా ఉంటుంది." అల్లాహ్ **ఆదేశం**: "ఒక రోజు మీ ప్రభువు దగ్గర వెయ్యి సంవత్సరాలకు సమానం, మీరు లెక్కపెట్టేదినాలు." (అల్ హజ్జ్, **22:47**) కొన్ని ఆయాతులలో, 'యాభైవేల సంవత్సరాలకు సమమానం,' (అల్ మఆ రిజ్, **70:4**) అని ఉంది. అది అవిశ్వాసులకు ఉదా: ఒక ఆయతులో ఇలా ఉంది, "కొన్ని ఉల్లేఖనాల్లో వలస పోయిన పేదలు ధనవంతల కంటే నలభై సంవత్సరాల కంటే ముందు స్వర్గంలో ప్రవేశిస్తారు." ఈ 'హదీసు'లో ఐదువందల సంవత్సరాల ముందు వెళతారని ఉంది. అంటే ఆధిక్యతను పేర్కొన డానికి పేర్కొనడం జరిగింది. మరికొందరు కనిష్ఠ గడువు నలభై సంవత్సరాలు, గరిష్ఠ గడువు ఐదువందల సంవత్సరాలు. కొంతమంది ఐదు వందల సంవత్సరాల ముందు ప్రవేశిస్తారు. మరికొంత మంది నలభై సంవత్సరాలకు ముందు ప్రవేశిస్తారు.

37) వివరణ-2200: అజ్‌జ'మహ్ అంటే కుష్ఠువ్యాధి. కాళ్ళు చేతులు తెగిపోవటం, ఖుర్‌ఆన్ నేర్చుకొని మరచిపోతే తీర్పు దినం నాడు కుష్ఠురోగిగా లేపబడతాడు. లేదా ఎటువంటి విలువ లేకుండా అల్లాహ్(త)ను కలుస్తాడు. మరచిపోవడ మంటే చూసీ చదవ లేడు, చూడకుండానూ చదవలేడు. లేదా ఖుర్ ఆన్ చదివాడు, కాని దాన్ని అనుసరించలేదు. ఇటు

٢٢٠١ - [ ١٥ ] ( صحيح ) (٦٧٤/١)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "لَمْ يَفْقَهْ مَنْ قَرَأَ الْقُرْآنَ فِيْ أَقَلَّ مِنْ ثَلَاثٍ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالدَّارِمِيُّ.

2201. (15) [1/674-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం 3రోజులకంటే తక్కువవ్యవధిలో ఖుర్‌ఆన్ పఠించి, పూర్తి చేసినవాడు, ఖుర్‌ఆన్‌ను ఏమాత్రం అర్థం చేసుకోలేదు.[38] (తిర్మిజి', అబూ దావూద్, దారమి)

٢٢٠٢ - [ ١٦ ] ( لم تتم دراسته ) (٦٧٤/١)

وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْجَاهِرُ بِالْقُرْآنِ كَالْجَاهِرِبِالصَّدَقَةِ وَالْمُسِرُّبِالْقُرْآنِ كَالْمُسِرِّ بِالصَّدَقَةِ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ.

2202. (16) [1/674-అపరిశోధితం]

'ఉఖ్‌బహ్ బిన్ 'ఆమిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ఖుర్‌ఆన్‌ను బిగ్గరగా పఠించేవాడు బహిరంగంగా దాన ధర్మాలు చేసేవాడితో సమానం, ఖుర్‌ఆన్‌ను నెమ్మదిగా పఠించేవాడు రహస్యంగా దానధర్మాలు చేసే వాడితో సమానం.[39] (తిర్మిజి' /ప్రామాణికం, ఏకోల్లేఖనం, అబూ దావూద్, నసాయి')

٢٢٠٣ - [ ١٧ ] ( لم تتم دراسته ) (٦٧٤/١)

وَعَنْ صُهَيْبٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا آمَنَ بِالْقُرْآنِ مَنِ اسْتَحَلَّ مَحَارِمَهُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ لَيْسَ إِسْنَادُهُ بِالْقَوِيِّ .

2203. (17) [1/674-అపరిశోధితం]

'సుహైబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ఖుర్‌ఆన్‌లో ఉన్న నిషిద్ధాలను ధర్మసమ్మతాలుగా భావించిన వాడు ఖుర్‌ఆన్ ను విశ్వసించలేదు. (తిర్మిజి' / ఆధారాలు బలహీనం)

ఈ 'హదీసు' వల్ల ఖుర్‌ఆన్ నిషిద్ధాలను నిషిద్ధాలుగా భావిం చడం, ధర్మసమ్మతాలను ధర్మసమ్మతంగా భావించడం విధి అని, దీనికి వ్యతిరేకంగా ప్రవర్తించడం అవిశ్వాసం అని తెలిసింది.

---

అల్లాహ్ (త) **ఆదేశం:** "మరియు మీరు (ఇతరులపై) ఏమి ఖర్చు చేసినా, లేక ఏ మొక్కుబడి చెల్లించినా, నిశ్చయంగా అల్లాహ్‌కు అంతా తెలుస్తుంది. మరియు దుర్మార్గులకు సహాయం చేసే వారు ఎవ్వరూఉండరు. మీరు బహిరంగంగా దానధర్మాలు చేయటం మంచిదే! కాని, గుప్తంగా నిరుపేద లకు ఇస్తే అది మీకు అంతకంటే మేలైనది. మరియు ఆయన మీ పాపాలను (దీనివల్ల) రద్దుచేస్తాడు. మరియు మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు." (అల్ బఖరహ్, **2:270-271**)

దాసులు ఏమి ఖర్చుచేసినా, మొక్కుబడి చెల్లించినా, ప్రతి సత్కార్యాన్నీ గురించి అల్లాహ్‌కు తెలుసునని అల్లాహ్ (త) తెలియజేస్తున్నాడు. ఆయన, తన దాసులలో విధేయత చూపేవారికి, ఆయన నుండి పుణ్యం ఆశించేవారికి, ఆయన వాగ్దానాలను సత్యమైనవిగా భావించేవారికి, ఆయన ఆదేశాలను విశ్వసించేవారికి, గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. దీనికి వ్యతిరేకంగా ఆయన ఆదేశాలను తిరస్కరించేవారిని, పాపాలకు పాల్పడేవారిని, ఆయన్ను తిరస్కరించే వారిని, ఆయన్ను వదలి ఇతరులను ఆరాధించే వారిని కఠిన శిక్షకు గురిచేస్తాడు. వీరు దుర్మార్గులు, వీరి శిక్ష తగ్గదు, వీరికి ఎటువంటి సహాయమూ అందదు. బహిరంగంగా దాన ధర్మాలు చేయటం మంచిదే, అదేవిధంగా పేదలకు అగత్య పరులకు రహస్యంగా ఇవ్వటం కూడా మంచిదే. ఇది చూపు గోలుకు, ఖ్యాతికి ఎంతో దూరంగా ఉంటుంది. అయితే బహిరంగంగా ఇవ్వడంలో ఏదైనా సదుద్దేశం ఉంటే మంచిదే.

---

వంటి వాడికి తీర్పుదినం నాడు ఎటువంటి విలువ ఉండదు. అతని వెంట వెలుగూ ఉండదు, ఎటు వంటి ఆధారమూ ఉండదు. ఖుర్‌ఆన్ నేర్చుకొని మరచి పోవటం మహాపాపం.

38) వివరణ-2201: కనీసం 3 రోజులలో ఖుర్‌ఆన్ పూర్తి చేయాలి. అలా అయితేనే సరైన అవగాహన కలుగు తుంది. అర్థం అవుతుంది. మూడు రోజులకంటే తక్కువ వ్యవధిలో పూర్తిచేయడం ఈ 'హదీసు'కు విరుద్ధం.

39) వివరణ-2202: సత్కార్యాలన్నీ సంకల్పాలపై ఆధార పడి ఉంటాయి. ఒకవేళ ఎవరైనా ఖుర్‌ఆన్‌ను ఇతరు లను ప్రోత్స హించేందుకు బిగ్గరగా పఠిస్తే, ఇతరులను ప్రోత్సహించేందుకు బహిరంగంగా దానధర్మాలు చేసేవాడితో సమానం. ఇందులో ఖ్యాతి, చూపుగోలు అతని ఉద్దేశ్యం ఎంతమాత్రం కాదు. ఒక వేళ ఎవరైనా చూపుగోలు, ఖ్యాతికి భయపడి మెల్లగా ఖుర్‌ఆన్ పఠిస్తే, ఇటువంటి వ్యక్తి చూపుగోలు, ఖ్యాతికి భయపడి రహస్యంగా దానధర్మాలు చేసేవాడితో సమానం.

٢٢٠٤ - [ ١٨ ] ( ضعيف ) (٦٧٤/١)

وَعَنِ اللَّيْثِ بْنِ سَعْدٍ عَنِ ابْنِ أَبِيْ مُلَيْكَةَ عَنْ يَعْلَى بْنَ مَمْلَكٍ أَنَّهُ سَأَلَ أُمَّ سَلَمَةَ عَنْ قِرَاءَةِ النَّبِيِّ صلى الله عليه وسلم فَإِذَا هِيَ تَنْعَتُ قِرَاءَةً مُفَسَّرَةً حَرْفًا حَرْفًا. رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ.

2204. (18) [1/674-బలహీనం]

లైస్' బిన్ స'అద్, ఇబ్నె అబీ ములైక నుండి అతను య'అలా బిన్ మమ్‌లక నుండి కథనం: య'అలా బిన్ మమ్‌లక, ఉమ్మె సలమహ్ (ర అన్హుమ్)ను, ప్రవక్త (స) పఠనాన్ని గురించి అడిగారు. ఉమ్మె సలమహ్ ప్రవక్త (స) పఠనాన్ని గురించి వివరంగా స్పష్టంగా పఠించి తెలిపారు. దీనివల్ల ప్రతి అక్షరం విడివిడిగా అర్థమై పోయేది. (తిర్మిజి', అబూ దావూద్, నసాయి')

అంటే స్పష్టంగా, నిదానంగా పఠించి తెలిపేవారు. దీని వల్ల వినేవాడు ప్రతి అక్షరాన్ని లెక్కపెట్టుకోవచ్చు.

٢٢٠٥ - [ ١٩ ] ( لم تتم دراسته ) (٦٧٥/١)

وَعَنِ ابْنِ جُرَيْجٍ عَنِ ابْنِ أَبِيْ مُلَيْكَةَ عَنْ أُمِّ سَلَمَةَ قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقْطَعُ قِرَاءَتَهُ يَقُوْلُ: اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ثُمَّ يَقِفُ ثُمَّ يَقُوْلُ: الرَّحْمنِ الرَّحِيْمِ ثُمَّ يَقِفُ. رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: لَيْسَ إِسْنَادُهُ بِمُتَّصِلٍ لِأَنَّ اللَّيْثَ رَوَى هَذَا الْحَدِيْثَ عَنِ ابْنِ أَبِيْ مُلَيْكَةَ عَنْ يَعْلَى بْنِ مَمْلَكٍ عَنْ أُمِّ سَلَمَةَ وَحَدِيْثُ اللَّيْثِ أَصَحُّ.

2205. (19) [1/675-అపరిశోధితం]

ఇబ్నె జురైజ్ ఇబ్నె అబీ ములైకహ్ ద్వారా, అతడు ఉమ్మె సలమహ్ (ర) ద్వారా కథనం: ఉమ్మె సలమహ్ (ర) ప్రవక్త (స) నిదానంగా ఆగి ఆగి పఠించేవారని తెలిపారు. ప్రతి ఆయతును రెండవ ఆయతుతో కలుపకుండా విడివిడిగా పఠించేవారు. అంటే, అల్ 'హమ్దులిల్లాహి రబ్బిల్ 'ఆలమీన్ అని పఠించి ఆగిపోతారు. ఆ తరువాత అర్ర'హ్మా నిర్ర'హీమ్ అని పఠించి ఆగుతారు. ఈ విధంగా ప్రతి ఆయత్ ను పఠించిన తరువాత ఆగిపోతారు. (తిర్మిజి')

ఈ 'హదీసు' పరంపర క్రమంగా కలిసి లేదని తిర్మిజి' పేర్కొన్నారు.

## اَلْفَصْلُ الثَّالِثُ మూడవ విభాగం

٢٢٠٦ - [ ٢٠ ] ( لم تتم دراسته ) (٦٧٥/١)

عَنْ جَابِرٍ قَالَ: خَرَجَ عَلَيْنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَنَحْنُ نَقْرَأُ الْقُرْآنَ وَفِيْنَا الْأَعْرَابِيُّ وَالْأَعْجَمِيُّ قَالَ: "اقْرَؤُوْا فَكُلٌّ حَسَنٌ، وَسَيَجِيْءُ أَقْوَامٌ يُقِيْمُوْنَهُ كَمَا يُقَامُ الْقِدْحُ، يَتَعَجَّلُوْنَهُ وَلَا يَتَأَجَّلُوْنَهُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

2206. (20) [1/675-అపరిశోధితం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) మాదగ్గరకు వచ్చారు. అప్పుడు మేము ఖుర్‌ఆన్‌చదువుతున్నాము. మాలో కొందరు పల్లెవాసులు, మరి కొందరు చదువులేని వారు, మరి కొందరు అరబ్బేతరులు ఉన్నారు. అప్పుడు ప్రవక్త (స) ఖుర్‌ఆన్ పఠించండి, మీలో ప్రతి ఒక్కరూ బాగా చదువు తున్నారు. భవిష్యత్తులో కొంత మంది ఖుర్‌ఆన్‌ను తిన్నగా చదువుతారు. బల్లెం సరిచేయబడినట్టు. ఖుర్‌ఆన్ పఠన ప్రతిఫలాన్ని ఇహ లోకంలో పొందే తొందరలో ఉంటారు. పరలో కానికి ఏమీ విడిచిపెట్టరు." అని అన్నారు.[40](అబూ దావూద్, బైహఖీ-షు'అబుల్ ఈమాన్)

٢٢٠٧ - [ ٢١ ] ( لم تتم دراسته ) (٦٧٥/١)

وَعَنْ حُذَيْفَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اقْرَؤُوْا الْقُرْآنَ بِلُحُوْنِ الْعَرَبِ وَأَصْوَاتِهَا وَإِيَّاكُمْ وَلُحُوْنَ أَهْلِ الْعِشْقِ وَلُحُوْنَ أَهْلِ الْكِتَابَيْنِ وَسَيَجِيْءُ بَعْدِيْ قَوْمٌ يُرَجِّعُوْنَ بِالْقُرْآنِ تَرْجِيْعَ الْغِنَاءِ وَالنَّوْحِ لَا يُجَاوِزُ حَنَاجِرَهُمْ مَّفْتُوْنَةً قُلُوْبُهُمْ وَقُلُوْبُ الَّذِيْنَ يُعْجِبُهُمْ شَأْنُهُمْ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَان وَ رَزِيْن.

2207. (21) [1/675-అపరిశోధితం]

'హుజైఫహ్ (ర) కథనం:ప్రవక్త (స) ప్రవచనం, "మీరు అరబ్బుల ఉచ్చారణ పద్ధతిద్వారా ఖుర్‌ఆన్‌ను పఠిం చండి. వారి పాటలకు, అశ్లీల స్వరాలకు దూరంగా ఉండండి. గ్రంథ ప్రజలైన యూదుల్లా, క్రైస్తవుల్లా చదవ

40) వివరణ-2206: ఖుర్‌ఆన్‌ను స్పష్టంగా చక్కగా చదవాలి. రాగాలు, గీతాలుగా చదవరాదు. భవిష్యత్తులో ప్రజలు ఖుర్‌ఆన్ అతి కష్టంగా స్వరాలు మార్చి చదువుతారు. పదాలను అలంకరించి మరీ ఉచ్చ రిస్తారు. ఇదంతా చూపించడానికి, విని పించడానికి, పేరుప్రతిష్టలు పొందడానికి చేస్తారు. ఆ పఠ నానికి తగిన ప్రతిఫలం ఇహలోకంలోనే పొందాలని కోరుతారు. పరలోకం గురించి ఏమాత్రం విడిచిపెట్టరు. వీరిలో చిత్త శుద్ధి, దైవభక్తి, ఇతరులకు ప్రాధాన్యత ఇవ్వటం అనేవి ఉండవు. కేవలం ప్రాపంచిక లాభాల కొరకే ఖుర్‌ఆన్ చదువుతారు. అయితే ఖుర్‌ఆన్ మాత్రం దైవప్రీతి కోసమే పఠించబడుతుంది.

కండి. వారు పాటలగా సంగీతంతో కలిపి చదువుతారు. మీరు పాడుతూ సంగీతంలా పాడకండి. భవిష్యత్తులో కొందరు ఖుర్‌ఆన్‌ను స్వరాలు మార్చి మార్చి గీతాలు, పాటలు, సంగీతంలా. చదువుతారు. ఈ ఖుర్‌ఆన్ వారి కంఠాల క్రిందికి దిగదు. అంటే హృదయంలో దాని ప్రభావం ఉండదు. వారి హృదయాలు కలతలకు గురయిఉంటాయి. దానిని వినేవారి హృదయాలు కూడా కలతలకు గురయి ఉంటాయి. వారికి వారి గానం ఎంతో మధురంగా గొప్పగా అనిపిస్తుంది.[41] (ర'జీన్, బైహఖీ -షు'అబుల్ ఈమాన్)

٢٢٠٨ - [ ٢٢ ] ( صحيح ) (٦٧٦/١)

وَعَنِ الْبَرَاءِ بْنِ عَازِبٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "حَسِّنُوْا الْقُرْآنَ بِأَصْوَاتِكُمْ فَإِنَّ الصَّوْتَ الْحَسَنَ يَزِيْدُ الْقُرْآنَ حَسَنًا". رَوَاهُ الدَّارِمِيُّ.

2208. (22) [1/676-దృఢం]

బరా' బిన్ 'ఆ'జిబ్ (ర) కథనం: ప్రవక్త (స)ను ఇలా అంటూ ఉండగా నేను విన్నాను, "మీరు మీ స్వరాల ద్వారా ఖుర్‌ఆన్‌ను అలంకరింపజేయండి. ఎందుకంటే మంచి స్వరం ఖుర్‌ఆన్ అందాన్ని మరింత అధికం చేస్తుంది.[42] (దారమి)

٢٢٠٩ - [ ٢٣ ] ( صحيح ) (٦٧٦/١)

وَعَنْ طَاوُوسٍ مُرْسَلًا قَالَ: سُئِلَ النَّبِيُّ صلى الله عليه وسلم: أَيُّ النَّاسِ أَحْسَنُ صَوْتًا لِلْقُرْآنِ؟ وَأَحْسَنُ قِرَاءَةً؟ قَالَ: "مَنْ إِذَا سَمِعْتَهُ يَقْرَأُ أُرِيْتُ أَنَّهُ يَخْشَى اللهَ". قَالَ طَاوُوسٌ: وَكَانَ طَلْقٌ كَذٰلِكَ. رَوَاهُ الدَّارِمِيُّ.

2209. (23) [1/676-దృఢం]

'తావూస్ ముర్‌సల్‌గా కథనం: ప్రవక్త (స)ను చాలా అందంగా చాలాఉత్తమంగా ఖుర్‌ఆన్‌ను ఎవరు చదువుతారు, అని ప్రశ్నించడం జరిగింది. దానికి ప్రవక్త (స) చదవడం మీరు వింటే అతను అల్లాహ్ (త)కు భయపడతాడని మీరు భావించాలి. (అంటే అతని పారాయణం మీ హృదయాల్లో ప్రభావం చూపాలి. చదివే వాడిని దైవభీతి ఆవరించి ఉండాలి. అతని కళ్ళంట అశ్రువులు పారాలి.) అటువంటి వ్యక్తి చాలా ఉత్తమంగా మంచి స్వరంతో పఠిస్తాడు." అని అన్నారు. 'తల్‌ఖ్ 'హదీసు'వేత్త ఇలాగే ఉండేవారని 'తావూస్ ఉల్లేఖనకర్త అన్నారు. (దారమి)

٢٢١٠ - [ ٢٤ ] ( لم تتم دراسته ) (٦٧٦/١)

وَعَنْ عُبَيْدَةَ الْمُلَيْكِيِّ وَكَانَتْ لَهُ صُحْبَةٌ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "يَا أَهْلَ الْقُرْآنِ لَا تَتَوَسَّدُوا الْقُرْآنَ وَاتْلُوْهُ حَقَّ تِلَاوَتِهِ مِنْ آنَاءِ اللَّيْلِ وَالنَّهَارِ وَأَفْشُوْهُ وَتَغَنَّوْهُ وَتَدَبَّرُوْا مَا فِيْهِ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ وَلَا تُعَجِّلُوْا ثَوَابَهُ فَإِنَّ لَهُ ثَوَابًا". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ شُعَبِ الْإِيْمَانِ.

2210. (24) [1/676-అపరిశోధితం]

'ఉబైదహ్ ములైకీ కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఓ ఖుర్‌ఆన్ ప్రజలారా! ఖుర్‌ఆన్‌ను తలగడగా చేయ కండి. రాత్రీపగలులో ఏసమయంలోనూ దాన్ని చదివే విధంగా చదవండి. ఖుర్‌ఆన్‌ను విస్తరింపజేయండి. దాని సందేశ ప్రచారం చేయండి. ప్రజలకు మంచి స్వరంతో వినిపించండి. దాన్ని బాగా అధ్యయనం చేయండి. అర్థం చేసుకుని మరీ చదవండి. దాని వల్ల సాఫల్యం సిద్ధిస్తుంది. దాని ప్రతిఫలం పొందటానికి తొందరపడ కండి. అంటే దాని ప్రతిఫలం ఇహలోకంలోనే పొందాలని ఆలోచించకండి. ఎందుకంటే పరలోకంలో దీనికి గొప్ప ప్రతిఫలం ఉంది. (బైహఖీ-షు'అబుల్ ఈమాన్)

=====

---

41) వివరణ-2207: ఖుర్‌ఆన్‌ను ఉన్నది ఉన్నట్టు స్పష్టంగా చదవాలి. అనవసరంగా స్వరాలు మార్చి చదవరాదు. గీతాల్లో, పాటల్లో చదవడం అరబ్బుల పద్ధతి కాదు. ఇది యూదుల, క్రైస్తవుల, ప్రేమ పూజారుల పద్ధతి. చివరి కాలంలో ఖుర్‌ఆన్‌ను సంగీతంలా, పాటలా, రాగాల్లో చదువుతారు. అందువల్ల వారి హృదయాల్లో ఏమాత్రం ప్రభావం ఉండదు. వారు ప్రజలను సంతోష పెట్టడానికి చదువుతారు. ఇటువంటి వారు కలతలకు గురవుతారు. వారు చదివేవారైనా, వినేవారైనా సరే. తర్‌జీ అంటే మంచి స్వరంతో చదవటం, కాని ఇక్కడ పాటలా పఠించడం అని అర్థం. ఇది నిషిద్ధం.

42) వివరణ-2208: అంటే మంచి ఉచ్ఛారణతో, నియమాను సారంగా, మంచి స్వరంతో చదవండి. ఇలా చదివితే చాలా బాగుంటుంది. అయితే పాటల్లా, గీతాల్లా కాకూడదు.